మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరిన యూత్ నాయకులు

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరికలు

దండేపల్లి, అక్టోబర్15: రానున్న ఎన్నికల్లో మంచిర్యాల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండల కేంద్రానికి యువకులు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి అల్లంల సంతోష్, నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సంబురాలు

- పటాకులు కాల్చి స్వీట్లు పంచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 15 : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆది వారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరిపారు. టపాసులు పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనని, మ్యానిఫెస్టోలో సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. మ్యానిఫెస్టోలో ఉంచిన పథకాలపై వివరించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల కోసం తయారు చేసిన మ్యానిఫెస్టోను గెలిచిన ఆరు నెలల్లోనే అమలు చేయనుందన్నారు. ఈ సంబురాలలో బీఆర్ఎస్ నియోజక వర్గ యువ నాయకులు నడిపెల్లి విజిత్ రావు, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, బీఆర్ఎస్ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో పటాకులు కాల్చుతున్న నాయకులు

మంచిర్యాల ఐబీలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీరాంపూర్‌లో..

శ్రీరాంపూర్, అక్టోబర్ 5 : తెలంగాణా ముఖ్య మంత్రి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతిస్తూ విడుదల చేయడంపై ఆదివారం శ్రీరాంపూర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రపాణి మాట్లాడుతు బడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతులు, మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కొండపర్తి శంకర్, గుమ్మడి శ్రీనివాస్, పార్టీ వివిధ వార్డుల అధ్యక్షుడు రఫీఖ్‌ఖాన్, మహేందర్, రాజేశ్వర్‌రెడ్డి, ఐత రాజు, గోపతి తిరుపతి, నాయకులు ప్రవీణ్, జక్కుల సాగర్, పెర్క సత్తయ్యం బోనాసి స్వామి, డాక్టర్ సురేశ్, జంగంపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శన

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

లక్షెట్టిపేట, అక్టోబర్15: లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల, జెండావెంకటాపూర్, బలరావుపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్ పరిశీలించారు.ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆయా పార్టీల నాయకులు విబేధాలు తలెత్తకుండా ప్రచారం చేసుకోవాలన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం వాహనాలు తనిఖీ చేశారు.

కొలువుదీరిన దుర్గామాతలు

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 15 : కార్మిక కాలనీల్లో ఆదివారం దుర్గామాతలు కొలువుదీరాయి. నస్పూర్, నాగార్జున కాలనీ, న్యూనాగార్జున కాలనీల్లో ప్రత్యేక నడుమ మొదటి రోజు పూజలు ప్రారంభమయ్యాయి. విజయ కనక దుర్గా భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు శ్రీ స్వర్ణకవచాలంకృతా దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా నూతి వెంకటాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత లక్కర్సు గణేశ్, పద్మ దంపతులతో పాటు కమిటీ సభ్యులు తిప్పని లింగమూర్తి, మల్లిఖార్జున్ యాదవ్, దార వంశీకృష్ణ, వెంకటస్వామి, గీతాకృష్ణ, ప్రణయ్, దినేష్, ప్రశాంత్, తిరుమల, లావణ్య, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

సీసీసీనస్పూర్ : న్యూనాగార్జున కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు

కాలనీలు, గనులపై దేవీ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

శ్రీరాంపూర్, అక్టోబర్ 15 :శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిపై మైసమ్మ దేవాలయంలో మేనేజర్ విజయ్‌కుమార్, ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, పిట్ కార్యదర్శి ఎంబడి తిరుపతి, ఎస్ఆర్పీ 3గని మైసమ్మ దేవాలయంలో ఏజెంట్ గోపాల్‌సింగ్, మేనేజర్ సంతోష్‌కుమార్, పిట్ కార్యదర్శి ఆర్ గోపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సాదుల భాస్కర్ పాల్గొని పూజలు చేసి దేవీ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించారు. ఆర్కే న్యూటెక్ గనిపై మైసమ్మ ఆలయంలో మేనేజర్ స్వామిరాజు, ఆలయ కమిటి చైర్మెన్ ఐరెడ్డి తిరుపతిరెడ్డి, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి జంపయ్య పాలపొరక తీసు కచ్చి, కలశ స్థాపన, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆర్కే 6గనిపై దుర్గామాత ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఏజెంట్ ఏవీ రెడ్డి, మేనేజర్ తిరుపతి, పిట్ కార్యదర్శి భూమయ్య, చిలుముల రాయమల్లు, ఏరియా చర్చల ప్రతినిధి వెంగళ కుమారస్వామిలు అమ్మవారికి పూజలు చేశారు. శ్రీరాంపూర్ ఆర్‌కే 8కాలనీలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో కౌన్సిలర్ పుదరి కుమార్, టీబీజీకేఎస్ ఏరియా చర్చల ప్రతినిధులు వెంగళ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిపై..

ముల్కల్లలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు

సమీక్ష నిర్వహిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏసీపీ

హాజీపూర్, అక్టోబర్ 15 : త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో ఉన్న ఐజా కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ఆర్డీవో ప్రసాద్ ఐజా కళాశాలను పరిశీలించారు. ఏర్పాట్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసాద్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ గడియారం శ్రీహరి, హాజీపూర్ ఆర్ఐ ప్రభు, మంచిర్యాల సీఐ రాజు, రూరల్ సీఐ సంజీవ్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం.. త్వరలో జరుగనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసాద్ తెలిపారు. ఆదివారం డిగ్రీ కళాశాలను మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, మంచిర్యాల సీఐ రాజు, రూరల్ సీఐ సంజీవ్, ఎన్నికల నాయబ్ తహశీల్దార్ గడియారం శ్రీహరితో కలిసి పరిశీలించారు.

ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారులు

హాజీపూర్, అక్టోబర్ 15 : దివ్యాంగులకు, 80 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్‌కు ఇంటి నుంచి ఓటు వేయచ్చని అధికారులు తెలిపారు. ఈ మేరకు మంచిర్యాల నియోజకవర్గం ఎన్నికల అధికారి రాములు, అస్టిటెంట్ ఎన్నికల అధికారి ప్రసాద్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ గడియారం శ్రీహరి జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూరలోని దివ్యాంగులకు, వృద్ధులకు అవగాహన కల్పించారు. 120 మందికి 12బీ ఫారాలను అందించినట్లు తెలిపారు.

గూడెం వద్ద తనిఖీలు

గూడెం వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్ఐ

దండేపల్లి, అక్టోబర్15: దండేపల్లి మండలంలోని గూడెం చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, వివరాలు సేకరిస్తున్నారు. నంబాలలో బెల్ట్ షాపులో అక్రమంగా, అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యాన్ని ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

19 నుంచి కాకో ఆలయంలో దసరా ఉత్సవాలు

మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

దండేపల్లి, అక్టోబర్15: దండేపల్లి మండలంలోని గుడిరేవు గోదావరి తీరాన పద్మల్‌పురి కాకో ఆలయంలో ఈనెల 19 నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పద్మల్‌పురి కాకో ఆలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన కమిటీని ఎన్నుకున్నారు.ఉత్సవాలకు ఆదివాసీ గిరిజనుల పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు, పటేల్లు, సభ్యులు పాల్గొన్నారు.